
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 38 | 11-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

# సీఎంగా 15 ఏళ్లు పూర్తి

- మరో చారిత్రక మైలురాయిని అధిగమించిన చంద్రబాబు
- మంత్రులు,పార్టీ నేతల నుంచి అభినందనల వెల్లువ



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్ సీఎంగా నారా చంద్రబాబు నాయుడు చారిత్ర క మైలురాయిని అధిగమించారు. సాధారణ కుటుంబంలో పుట్టి రాజకీయంగా ఒక్కోమెట్టు ఎదిగి ముఖ్యమంత్రిగా ఇవాళికి (అక్టోబర్ 10కి) 15 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. దక్షిణాదిలో ఈ ఘనత సాధించిన లీడర్లలో మూడో వ్యక్తిగా చంద్రబాబు నిలిచారు. తమిళనాడు మాజీ సీఎం కరుణానిధి, పుదుచ్చేరి సీఎం ఎ న్.రంగస్వామి ఈ రికార్డును అందుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు అత్యధిక కాలం సీఎంగా పనిచేసిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కింది. 1995 సెప్టెంబర్ 1న తొలిసారి ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి రాష్ట్రానికి 8 సంవత్సరాల 255 రోజులు సీఎంగా సేవలు అందించారు. నవ్యాంధ్రప్రదేశ్ సీఎంగా నేటితో 6 సంవత్సరాల 110 రోజులు పూర్తి చేసుకున్నారు.

# రుషికొండ ప్యాలెస్ను ఏం చేద్దాం?

## మంత్రి వర్గ ఉప సంఘం తొలి భేటీ ప్రజాభిప్రాయం కోరాలని నిర్ణయం



వైసీపీ పాలనలో దాదాపు రూ.500 కోట్లతో నిర్మించిన విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలెస్ ను ప్రజా అవసరాల కోసం ఎలా వినియోగించుకో వాలనే అంశంపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. ఆ ప్యాలెస్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. దీంతో ఆ భవనాలను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం సచివాలయంలోని 2వ బ్లాక్ ఇవాళ నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాల వీరాంజనేయ స్వామి, కందుల దుర్గేశ్, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. రుషికొండ ప్యాలెస్‌ను హెూటల్ గా మార్చే అంశంపై చర్చించారు. ప్రజల అభిప్రాయం కోరుతూ ప్రకటన ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ప్రజల నుంచి మరింత విస్తృతంగా సలహాలు, సూచనలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.



# అమరావతిలో కేంద్ర ఆయుష్ పరిశోధన సంస్థ

## ఏడాదిలో ఏర్పాటు చేస్తాం

## మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

ఏడాదిలో రాష్ట్ర రాజధాని అమరావతిలో కేంద్ర ఆయుష్ పరిశోధన సంస్థను ఏర్పాటు చేస్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2025 అవగాహన కార్యక్రమం ఇవాళ విజయవాడలో నిర్వహించారు. మానసిక ఆరోగ్యంపై నిర్వహించిన ర్యాలీలో వైద్య విద్యార్థు లతో కలసి ఆయన పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఆయుష్ విద్యార్థుల ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ధర్మ వరంలో కొత్త ఆయుష్ కళాశాల ఆమోదం పొందిం దన్నారు. త్వరలోనే 500 కొత్త నియామకాలు చేపడ తామని పేర్కొన్నారు. ప్రజలు ఆయుష్ పద్ధతులను తమ జీవితంలో అనుసరిస్తే, వైద్యుడి సహాయం లేకుండానే ఆరోగ్యవంతమైన జీవితం గడపగలరని తెలిపారు. ఆయుష్ విద్యార్థులు పరిశోధనలు చేయా లనుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

# పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్

రాష్ట్రంలో ఏర్పాటుకానున్న భారీ పెట్టుబడు లకు ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు సచివాల యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఇవాళ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సాగింది. దాదాపు 30 అంశాలతో కూడిన అజెండాపై చర్చించేందకు కేబినెట్ భేటీ జరిగింది. ప్రధానంగా విశాఖపట్నంలో రూ.87,520 కోట్లతో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రతిపాదనకు మంత్రిమండలి. ఆమోద ముద్ర వేసింది. ఇక రాష్ట్రంలో కొత్తగా రూ.1,14,824 కోట్ల పెట్టుబ డులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

**రూ.1,14,824 కోట్ల ఇన్వెస్ట్మెంట్కు పచ్చజెండా**
**రూ.87,520 కోట్లతో రైడెన్ ఇన్ఫోటెక్ పెట్టుబడి డేటా సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం**
**పలు అంశాలపై మంత్రివర్గం కీలక నిర్ణయాలు**



కేబినెట్ ముందుకు క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ అంశం కూడా చర్చకు వచ్చింది. క్వాంటమ్ కంప్యూటింగ్పై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా ఇటీవల జరిగిన సీఆర్డీఏ నిర్ణయా లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎస్ఐపీబీ నిర్ణయాలపై, వివిధ సంస్థలకు భూకేటాయింపులకూ ఆమోద ముద్ర వేసింది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, విజయనగరం జిల్లాల్లో పునరుత్పాదక, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై చర్చ జరిగింది. పలు కార్మిక చట్ట సవరణలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరుల ప్రాజెక్టుల మరమ్మతులకు నిధుల మంజూరుపైనా కేబినెట్లో చర్చించారు. గ్రామ పంచాయతీల్లో పరిపాలన సౌలభ్యానికి ఉద్యోగుల పునర్ వ్యవస్థీ కరణపైనా చర్చించారు. మిగిలిన ఇతర అంశాలపైనా మంత్రి మండలి చర్చించి నిర్ణయాలు తీసుకుంది.గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్స్శాఖలో ఏర్పాటు చేసేడేటా సెంటర్కు సంబంధించి దేశ రాజధానిలో ఒప్పందం చేసుకోనున్నట్లు సమాచారం. గూగులు అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్ కానుంది. 480 ఎకరాల్లో 3 క్యాంపస్లు ఏర్పాటు చేస్తారు.



# భారత సైన్యానికి 'విద్యుత్ రక్షక్'పై పేటెంట్

ఇండియన్ ఆర్మీకి చెందిన సమీకృత జనరేటింగ్ మానిటరింగ్, ప్రొటెక్షన్ అండ్ కంట్రోల్ సిస్టమ్ 'విద్యుత్ రక్షక్' కు పేటెంట్ హక్కు కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇటీవల దీనిని మేజర్ రాజ్‌ప్రసాద్ ఆర్ఎస్ అభివృద్ధి చేశారు. సంక్లిష్ట పరిస్థితుల్లో విద్యుత్తు వ్యవస్థలను కాపాడటంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. బహుళ జనరేటర్లు, పవర్ సిస్టమ్‌ల సమగ్ర పర్యవేక్షణ, రక్షణ, నియంత్రణలకు ఇది ఉపయోగపడుతుంది. భారత సైన్యానికి 'విద్యుత్ రక్షక్'పై 2023 నుంచి 20 ఏళ్లపాటు ఈ పేటెంట్ హక్కును కల్పించారు.

## రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు


# ఏపీ కేబినెట్ ఆమోదం



మొత్తం రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శు క్రవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు, ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టుకు, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హెూటళ్ల నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. శ్రీశైలం ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు, సబ్సిడీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# ప్చ్.. 8 యుద్ధాలు ఆపినా నోబెల్ రాలేదే!

## ట్రంప్‌ను పక్కనపెట్టడంపై కమిటీ ఏమందంటే..?



నోబెల్‌ను ముద్దాడి మురిసిపోదామనుకున్న డొనాల్డ్ ట్రంప్ ఆశలు ఆవిరయ్యాయి అమెరికా అధ్యక్షుడిగా పదవి చేపట్టినప్పటి నుంచి ప్రచారం చేసుకుంటూ.. బెదిరింపులకు దిగుతూ చేసిన ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. ఎనిమిది యుద్ధాలు ఆపానని సోషల్ మీడియాలో ఢంకా బజాయించుకొన్నా.. పలు దేశాలు ఆయనకు మద్దతు తెలిపినా.. నోబెల్ కమిటీ మాత్రం పట్టించుకోలేదు..! అధ్యక్షుడు అయినప్పటినుంచి ఆరాటపడినా... ఫిబ్రవరిలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ట్రంప్ మాట్లాడుతూ.. "వారు నాకు నోబెల్ బహుమతి ఇవ్వరు. నేను అర్హుడినైనా నాకు ఎప్పటికీ ఇవ్వరు" అని వాపోయారు. ఆగస్టులో ఉక్రెయిన్, ఐరోపా నేతలతో మాట్లాడుతూ..

# బీకేటీ బెల్లం కోటయ్య పొగాకు కంపెనీలో అగ్నిప్రమాదం

**– ఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**సింగరాయకొండ ప్రజలకు చేరువ ప్రతినిధి**

సింగరాయకొండ సమీపంలో ఉన్న బీకేటీ బెల్లం కోటయ్య పొగాకు కంపెనీ ఫ్యాక్టరీలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 2:30 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఫ్యాక్టరీలోని ఏ మరియు 'బి' బ్లాకులలో మంటలు విపరీతంగా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించే విషయం.సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మరియు ఫ్యాక్టరీ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చే చర్యలు ప్రారంభించారు. అగ్నిమాపక సిబ్బంది ఐదు ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐ.పి.ఎస్. సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరిపి, ప్రమాదానికి గల కారణాలను తక్షణం గుర్తించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని, అగ్నిప్రమాదానికి గల కారణాలను



తెలుసుకోవడానికి దర్యాప్తు జరుగుతోందన్నారు. ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అన్ని సంస్థలకు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పోలీస్ సిబ్బంది మరియు అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురావడానికి శ్రమిస్తున్నారు.జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సింగరాయకొండ ఎస్సై మహేంద్ర, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరి, జరుగుమల్లి ఎస్సై మహేంద్ర పాల్గొన్నారు.

# మద్యం షాపుల తనిఖీ

## మద్యం షాపులో తనకి

**చీమకుర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి**

చీమకుర్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 18 మద్యం షాపులు కల్తీ మద్యం విషయమై అన్ని మద్యం షాపులను తనిఖీ చేయగా సదరు షాపులయందు ఎటువంటి కల్తీ మద్యం లేదని చీమకుర్తి ప్రొవిషన్ అండ్ ఆక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం సుకన్య తెలిపారు. తెలపడమైనది, సదరు షాపులు ఉదయం 10 గంటలు నుండి రాత్రి 10 గంటలకు మాత్రమే మద్యం



వ్యాపారం చేస్తున్నారు, అదే విధంగా అనధికారంగా మద్యం అమ్మకాలు జరిపే అనుమానితులు ఇల్లు వారు షాపులను తనిఖీ చేశారు ఆ సమయంలో ఎటువంటి మద్యం సీసాలు లభించలేదు. అదే విధంగా ఎవరైనా అనధికారంగా మద్యం అమ్మకాలు జరిపినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అనధికారంగా మద్యం అమ్మకాలు గురించి 14405 టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేసి తెల్పవచ్చు అని వారి వివరాలు గోప్యంగా ఉంచబడనని చీమకుర్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ప్రకటించారు.

# వంతెన వద్ద భారీ రంధ్రం.

**– 20 రోజులు దాటుతున్న చర్యలు శూన్యం**

**చీమకుర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి**

సంతనూతలపాడు సమీపంలో పెదగచ్చులు వంతెనకు భారీ రంధ్రం ఏర్పడి 20 రోజులు దాటినను ఆర్ అండ్ బి.అధికారులు నేటి వరకు స్పందించకపోవడం వల్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఈ వంతెన వద్ద పెద్ద హోల్ ఏర్పడటము వల్ల వన్ సైడే వాహనాలు నేడు పయనిస్తున్నవి. దీనివల్ల మరింత ప్రమాదకరంగా మారినది. రాత్రి వేళల్లో ప్రయాణం దీనివల్ల మరింత ప్రమాదకరంగా మారింది. రామతీర్థం




వైపు నుండి ఓవర్ లోడ్ తో గ్రానైట్ రాళ్లతో తరచూ ఇదే రూట్లో వాహనాలు పయనిస్తాయి. దీనివల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో చెప్పరాని పరిస్థితి ఏర్పడినది. వాహనదారులు మరింత ఆందోళనతో ఈ రహదారిలో ప్రయాణం చేస్తున్నారు. ఇక సంతనూతలపాడు సమీపంలోని ఏండ్లూర్ డొంక వద్ద గల మరొక వంతెన బాగా దెబ్బతిన్నది. ముఖ్యంగా ఈ వంతెన సమీపంలో ఆర్ అండ్ బి రహదారి మార్జన్ లొ ఒక మినీ చెరువులా పెద్ద కాలవ ఏర్పడినది. వీటిలో ఇప్పటికే పలు వాహనాలు బోల్తా పడి ప్రమాదాలు చోటుచేసుకున్నవి. వంతెన రెండు వైపులా ప్రహరీ గోడలు పూర్తిగా పడిపోయినవి. ఇక రహదారి మరింత అద్వాన స్థితికి చేరుకున్నది. ఆర్ అండ్ బి అధికారులు. నేటి వరకు స్పందించిన దాఖలాలు లేవు. రాత్రి వేళల్లో దెబ్బతిన్న ఈ రెండో వంతెన వద్ద ప్రయాణం మరింత నరకంగా మారినది. ఇటీవల సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దెబ్బతిన్న ఈ వంతెన వద్ద స్వచ్ఛందంగా రహదారికి మరమ్మతులు నిర్వహించారు. అయితే గ్రానైట్ హెవీ వాహనాలు ప్రయాణం వల్ల కొద్దిరోజులకే మరలా రహదారి యధా స్థితికి చేరుకున్నది. ఇకనైనా కూటమి ప్రభుత్వం, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి దెబ్బతిన్న వంతెనలకు మరమత్తులు నిర్వహించి ప్రమాదాలు నివారించవలసిందిగా వాహనదారులు కోరుతున్నారు.

# నేడు కొండేపిలో విద్యుత్ అంతరాయం

**కొండేపి ప్రజలకి చెరువ ప్రతినిధి**

ఈనెల 11 శనివారం కొండేపి మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఉపకేంద్రా ఏ ఈ ఈ పువ్వాడ శ్రీనివాసులు తెలిపారు. శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మూడు సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు చేపడుతున్నా దృష్ట్యా ఉదయం 09:00గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున కొండేపి మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల విద్యుత్ వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తూ తప్పని పరిస్థితుల్లో మరమ్మతులు చేయడం వల్ల సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

# హత్య కేసులో నిందితునికి యావజ్జీవ కారాగారా శిక్ష

**కొండిపి ప్రజలకి చేరువ ప్రతినిధి**

హత్య కేసులో నిందితునికి శిక్ష పడినట్లు సిఐజి సోమశేఖర్ తెలిపారు. సంఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కొండపి పోలీసు స్టేషన్ క్రైమ్ నెంబర్ 40/2023 అండర్ సెక్షన్ 302 ఐపీసీ కేసు లో ముద్దాయి అయిన కొండిపి మండలం ముక్కోడి పాలెం గ్రామానికి చెందిన కడియం. హనుమంతురావు( 80)2023 ఏప్రిల్ 13 న రాత్రి కొండపి వైన్ షాప్ దగ్గర వాచ్మెన్ గా ఉన్న ముక్కొడిపాలెం గ్రామం కి చెందిన సంగన. సుబ్బారెడ్డి( 48) అను అతనిని హత్య చేయగా అప్పటి కొండపి పోలీసు స్టేషన్ ఎస్ ఐ వైవి రమణయ్య కేసు నమోదు చేయగా కొండపి సర్కిల్ సీఐ ఎం. మాతంగి. శ్రీనివాసరావు ముదాయిని అరెస్ట్ చేసి కేసు దర్యాప్తు చేయగా సీఐ వై.పాండురంగారావు ఆ కేస్ లో ఛార్జిషీట్ దాఖలు చేశారన్నారు. ప్రస్తుత కొండపి సర్కిల్ సీఐ జీ. సోమశేఖర్ కొండపి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి ప్రేమ్ కుమార్ కేసు ట్రయల్స్ నీ సమర్థవంతంగా నిర్వహించి ముద్దాయికి యావజ్జివ శిక్ష పడేలా చేసినారు. కోర్టు కానిస్టేబుల్ జానీ బాషా ను అధికారులు అభినందించారు.

# మాలకొండలో గాలి కుంటువ్యాధి నివారణటీకాలు

**వలేటివారిపాలెం.ప్రజలకి చేరువ ప్రతినిధి**

వలేటివారిపాలెం మండలం లోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో గల గోశాలలో ఉన్నా 125 ఆవులకుశు క్రవారం గాలి కుంటు వ్యాధి నివారణ కార్యక్రమం మండల పశు వైద్యాధికారి సుదర్శి. సుధాకర్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 13200 గాలి కుంటు టీకాలకు గాను 11350 టీకాలు ప్రతి గ్రామములో రైతు సేవా కేంద్రంలో ఉన్నా పశు వైద్య సహాయకులతో నిర్వహించడం జరిగిందని దానిలో భాగముగా శుక్రవారం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానములో గోశాలలో 125 ఆవులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ను పరివేక్షణకు విచ్చేచిన ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులు మాట్లాడుతూ లింగసముద్రం, వలేటివారి పాలెం రెండు మండలాలకు కలిపి 27800 టీకాల లక్షము కాగా 90శాతం పూర్తి చేశామని అన్నారు. గత నెల 15తేదీ



మొదలైన టీకాల కార్యక్రమం ఈనెల 15 తో ముగుస్తుందని అన్నారు. ఇంకా ఎక్కడైన గాలి కుంటు నివారణ టీకాలు తమ పశువులకు చేయనట్లు అయితే ఆయా గ్రామములో మా సిబ్బంది దృష్టికి తీసుకొస్తే వెంటనే టీకాలు చేయించగలమని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఆలయ సూపర్డెండంట్ ప్రసాద్ పశు వైద్య సిబ్బంది తిరుణ్, అశోక్, కొండారెడ్డి, చౌడయ్య, వెంకటరావు, ప్రవీణ్, మనోహర్ పాల్గొన్నారు

# ఎస్పీ ఆదేశాలతో పోలీసులు ప్రత్యేకతనిఖీలు

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుఆదేశాల మేరకు, జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పామూరు, కనిగిరిలో పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో డాగ్ స్క్వాడ్ తో పేలుడు పదార్థాలు, గంజాయి కనుగొనేందుకు జాగిలం-చీతతో పాటు స్థానిక పామూరు, కనిగిరి పోలీస్ అధికారులు తనిఖీలు చేపట్టారు.పామూరు ఆర్టీసీ బస్టాండ్ ,పార్శిల్ సెంటర్ లలో అలాగే ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అనుమానాస్పద వస్తువులు, లగేజీలను పార్కింగ్ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కనిగిరిలో ఆర్టీసీ కార్గో పాయింట్, కార్ స్టాండ్, మంగళమాన్యం, దరువు,




గార్లపేట ప్రాంతాలలో ఉన్న గంజాయి వ్యాపారుల అనుమానిత ఇళ్లలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. క్రాంతి నవత ??ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో కూడా తనిఖీలు నిర్వహించారు. పామూరు కనిగిరి బస్టాండ్ లోపల ప్రయాణీకుల బ్యాగులను పరిశీలించగా, అనుమానం కలిగిన ప్రయాణికుల బ్యాగులను తెరిపించి పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన ప్రయాణికుల గుర్తింపు కార్డులపై ఉన్న చిరునామాలను పరిశీలించి వారి వివరాలను సేకరించారు.బస్టాండ్ లోని పార్సిల్ సర్వీస్ సెంటర్‌లను తనిఖీ చేసిన పోలీసులు, నిబంధనలకు విరుద్ధంగా వచ్చే పార్సిళ్లను స్వీకరించవద్దని అక్కడి సిబ్బందికి సూచించారు. అనుమానాస్పద పార్సిళ్లు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.పోలీసులకు ప్రజలు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పటిష్టమైన భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ తనిఖీలలో పామూరు ఇన్స్పెక్టర్ భీమా నాయక్, కనిగిరి ఇన్స్పెక్టర్ ఖాజావలి, పామూరు ఎస్సై కిషోర్, కనిగిరి ఎస్సై శ్రీరామ్, డాగ్ హ్యాండ్లర్ విద్య సాగర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భవతులు బాలింతలు ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవాలి.

**– ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిఓ సుశీల దేవి**

**మర్రిపూడి ప్రజలకి చేరువ ప్రతినిధి**

మండల కేంద్రమైన మర్రిపూడిలోనీ అంగన్వాడి ఓసి కేంద్రంలో శుక్రవారం జరిగిన మాస ఉత్సవాల సమావేశంలో కొండపి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సుశీల దేవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు,ఈ



సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు,కిషోరి బాలికలు చిరుధాన్యాల ఆకుకూరలు వాడకం పెంచాలని అవగాహన కల్పించారు,అంతే కుండా ఉప్పు నూనె చక్కెర తగ్గించి వాడుకోవాలని సూచించారు, సూపర్వైజర్ విక్టోరియా రాణి ప్రసంగిస్తూ ఎత్తులు బరువులు గురించి దాని పట్ల తల్లులకు గర్భవతులు బాలింతలకు అవగాహన కల్పించారు, ఈకార్యక్రమానికి మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు,తల్లులు,పురుషులు జనరల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# దుకాణాలు తనిఖీ చేసిన సీఐ

**పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**



పొన్నలూరు మండలంలో దుకాణాల్లో కొండేపి సీఐ సోమశేఖర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎవరైనా అనుమతులు లేకుండా బాణసంచా నిల్వచేసిన, అమ్మిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి


**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను ఎమ్మెల్యే ఇంటూరి మర్యాదపూర్వకంగా కలిశారు.నెల్లూరులో విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలు నియోజకవర్గ పరిస్థితులను వివరించారు



# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు

ప్రజలకి చేరువ ప్రతినిధి



కప్పాడ్ గ్రామంలో మల్ల రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన బొప్పనపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్సింలు(జేసిబి), సోదరడి కూతురి మొదటి పుట్టిన రోజు సందర్భంగా హాజరై చిన్నారి దీవించిన శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు , ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్,రాజ్ కుమార్,వీరన్న పటేల్,నర్సింలు, శశి వర్ధన్ రెడ్డి ,విజయ్ పటేల్,వినోద్,దత్త రెడ్డి , తీమోతి,ప్రభాకర్,నవాజ్ రెడ్డి,సయాద్ ,విష్ణు , రవి ,సత్తార్,సుకుమార్, డ్యానియాల్ తదితరులు

# నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన ఎస్సై క్రాంతి పటేల్

ప్రజలకి చేరువ ప్రతినిధి



ఈరోజు నుండి తెలంగాణ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల భాగంగా మొదటి విడత నామినేషన్ల పర్వం మొదలైంది నామినేషన్లలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అభ్యర్థులు రావాల్సిన మరియు పాటించవలసిన చర్యలకు అనుగుణంగా రహదారి పొడవున బోర్డర్స్ ఏర్పాటు చేయడం.అందులో భాగంగా ఈరోజు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం పరిసర ప్రాంతాలను ఎస్సై క్రాంతి పటేల్ పరిశీలించడం జరిగింది

# జిల్లా ప్రెస్ క్లబ్ ముఖ్య సమావేశం

**– జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో సమావేశం**

ప్రజలకి చేరువ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచడంలో పాత్రికేయులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఎలా ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయో సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తేవాలని ఆయన అన్నారు..ఈ సమావేశంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గోపి, సతీష్, మనోజ్, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, రబ్బానీ, రిషి, పాల్గుణ, శ్రీమన్నారాయణ, వాసు, భూపేష్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఉగ్ర

**– ఎమ్మెల్యే కు అభినందనలు తెలిపిన బైరెడ్డి, దారపనేని**

కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి



కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి 2 కోట్ల 80 లక్షలు సిమెంటు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం పట్ల కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మండల సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పామూరు పట్టణానికి ఎంజిఎన్ఆర్ జిఎస్ విధులతో ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి పామూరు పట్టణంలో విస్తారంగా సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని జరిపించారు. నెల్లూరు రోడ్డులోని మయూరి లాడ్జి దగ్గర నుండి బైపాస్ వరకు సింగిల్ సిమెంట్ రోడ్డుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం హర్షించదగినదని వారు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని నియోజకవర్గం ప్రజలు ప్రశంసిస్తున్నారని దారపనేని, బైరెడ్డి పేర్కొన్నారు.

# గురుకుల పాఠశాలలో జీఎస్టీ పై అవగాహన

కొండిపి ప్రజలకి చేరువ ప్రతినిధి

కొండపి మండలం లోని గురుకుల పాఠశాలలోని జీఎస్టీ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమంలో ఈరోజు వీక్ 4 సందర్భంగా గురుకుల పాఠశాలలో ఎలక్ట్రికల్ సామాన్లు జిఎస్టి ఎంత తగ్గింది జిఎస్టి రాకముందు ఎంత అమౌంట్ ఉంది అనే దానిపై కొండపిలోని సాయి హితేష్ ఫర్నిచర్స్ శిరిడి సాయి ఫర్నిచర్ శ్రీ వెంకటేశ్వర స్టీల్స్ అండ్ ఎలక్ట్రికల్ హోమ్ నీడ్స్ వారు ఈ ప్రోగ్రాం లో పాల్గొని షాపుల్లో అమ్మే వస్తువులను టీవీ ఫ్రీజ్ వాషింగ్ మిషన్ కుక్కర్ మిక్సీలు తదితర ఎలక్ట్రికల్ సంబంధించిన వస్తువుల్ని అక్కడికి తీసుకువచ్చి జిఎస్టి రాకముందు ఎంత ధర ఉంది జిఎస్టి వచ్చిన తర్వాత ఎంత ధర తగ్గింది అనేదాని గురించి అక్కడ ఉన్న పాఠశాల ప్రిన్సిపల్స్ కి పిల్లలకు పబ్లిక్కు తెలియజేసి అవగాహన కల్పించారు జీఎస్టీ ప్రభుత్వం అందరికీ అందుబాటులో తీసుకురావడం ఎంతో ఆనందకరంగా ఉందని ఇంచార్జ్ఎంపీడీవో తెలియజేశారు ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ జిఎస్టి వల్ల ప్రతి ఒక్కరు ఎలక్ట్రికల్ వస్తువులు కొనే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు చాలా ఆనందకరంగా ఉందని తెలియజేశారు పాఠశాల సిబ్బంది వస్తువులపై జిఎస్టి ఎంత తగ్గిందో అనే దాని పై షాపు యజమాలకు వివరంగా తెలియచేజినార ని ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ లు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ పాల్గొన్నారు.




# గర్భిణీ, బాలింతలకు పౌష్టి కాహారం తప్పనిసరి.

**– సూపర్వైజర్ సునీత.**

వలేటివారిపాలెం ప్రజలకి చేరువ ప్రతినిధి



గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. శు క్రవారం ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసొత్సవ కార్యక్రమం కందుకూరు ప్రాజెక్టు పరిధిలోని వలేటివారిపాలెం 2 సెక్టార్ లో సిడిపిఓ సూచనల మేరకు సూపర్వైజర్ సునీత అధ్యక్షతన పోలినేనిపాలెం గ్రామంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని పురుషులందరినీ సమావేశపరిచి ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అని బాల్యం నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలని ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు ఆకుకూరలు పండ్లు కూరగాయలు మన ఆహారంలో వినియోగించుకోవాలని అన్నారు.నూనె ఉప్పు చక్కెర వాడకం తగ్గించాలని మూడు సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డని అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేపించాలని గ్రామంలోని లబ్ధిదారులందరూ అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే సర్వీసెస్ ని అందరూ ఉపయోగించుకోవాలనిఅన్నారు. పిల్లలందరికీ ఆధార్ కచ్చితంగా తీయించాలని అవగాహన కల్పించి వారి చేత న్యూట్రిషన్ ప్రతిజ్ఞని చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత అంగన్వాడి వర్కర్స్ కృష్ణకుమారి,అరుణ అంగన్వాడీ హెల్పర్ మల్లేశ్వరి గ్రామస్తులు పాల్గొన్నారు

# సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

**– మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి ప్రజలకి చేరువ ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని గ్రామ, వార్డు సచివాలయాలు వాలంటీర్ల శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు శాంతియుత నిరసనలు చేస్తున్న నేపథ్యంలో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉద్యోగ సంఘాల నేతలతో చర్చించారు. అనంతరం నేడు వెలగపూడి సచివాలయంలో ఉద్యోగ సంఘ నేతలు మంత్రి స్వామిని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కూటమి కృషి చేస్తోందన్నారు. అన్ని అంశాలు పరిశీలించి ఉద్యోగులందరికీ మంచి చేస్తామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.




# ప్రత్యేక అలంకరణలో మానసా దేవి

**– ఘనంగా కాలస్వరూప సౌరీ శాంతి వ్రత మహోత్సవం**

వరికుంటపాడు ప్రజలకి చేరువ ప్రతినిధి

వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఘనంగా కాలస్వరూప సౌరీ శాంతి వ్రత మహోత్సవం చల్లా మాల కొండయ్య , రమణమ్మ దంపతుల 90 వసంతాల వేడుక అత్యంత వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత మంగళస్థానంతో పూజను ప్రారంభించి గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనము, ఆచార్య, దంపతి, రుత్విక్ వరుణ్ పంచాంగ ఉపన్యాసం, అంకురారోపణ, మహా మండప షష్టి మహోత్సవ సమేత కాలస్వరూప శౌరి ఆవాహనం, సూర్య నమస్కారాలు మహా మృత్యుంజయ, మహా సౌర మూల మంత్ర జపం, ఆవాహిత హోమాలు రుద్ర మృత్యుంజయ నవగ్రహ చతుర్వేద హవనాలు మహా నివేదన తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులయ్యారు. ఆలయాన్ని పలు రకాల పుష్పాలు విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా అలంకరించారు.



# కల్తీ మద్యం విక్రయాలపై, ధ్వజమెత్తిన రాష్ట్ర మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మి

కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి సూచనలతో ఒంగోలు జిల్లా అధ్యక్షులు దర్శి ఎంఎల్ఏ భూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి సహకారం తో శుక్రవారం స్థానిక ఒంగోలు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాష్ట్రంలో జరుగుతున్న కల్తీ మద్యం పై చేసిన ధర్నాలో వైసిపి రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ మద్యపానం తో ఎంతోమంది ప్రాణాలు తీస్తూ ఆడబిడ్డలకు పసుపు కుంకములు లేకుండా చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వానికి అతి త్వరలో రాష్ట్ర ప్రజలందరూ తగిన బుద్ధి చెప్తారని రాష్ట్రం కల్తీ మద్యం దొరుకుతున్న ఎటువంటి చర్యలు తీసుకోనీ కూటమి ప్రభుతం కల్తీ మద్యాన్ని నివారించాలని లేనీ యెడల ఇకపై మరెన్నో ధర్నాలు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ పోరాటం లో పాల్గొన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు దుంప రమణమ్మ,పులి శాంతి ,గాయం సావిత్రి ,జమిళ బేగం ,పందిటి లక్ష్మి , సవరం రత్తమ్మ జిల్లా పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఓటు వేయడమే కానీ మాకు అధికారం లేదు

- పెద్దరెడ్డిపేట్ ఎంపీటీసీ గా బరిలో నిలువనున్న వెంకటేశం
- తమ మంత్రి స్పందించి తమకు ఎంపీటీసీగా బి ఫాం ఇవ్వాలని కోరుతున్న రాయ్ పాడ్ గ్రామస్తులు
- మూడు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానంటున్న అభ్యర్థి
- ఆశీర్వదించండి ఆయా గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస

ప్రజలకి చేరువ ప్రతినిధి

పుల్కల్ మండలం త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పుల్కల్ మండలంలోని పెద్దరెడ్డిపేట్ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు రాయపాడు గ్రామానికి చెందిన వెంకటేశం అహర్నియలు సేవలు అందిస్తు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి బాధక సాధకాలను తీరుస్తూ గత సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందిస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రజక వెంకటేశం కు త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎంపీటీసీ గా ఎన్నికల్లో మంత్రి వర్యులు అయినా దామోదర్ రాజనర్సింహా స్పందించి తమకు పెద్దరెడ్డిపేట ఎంపీటీసీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ ఇవ్వాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు ఆయ గ్రామాలకు ఇప్పటివరకు ఎంపీటీసీగా పెద్దరెడ్డిపేట్ నుండి గెలుపొంది సేవాలందించినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. పలు పార్టీల నాయకులు తమ గ్రామం పట్ల ఏమాత్రం శ్రద్ధ చుపక పోవడంతో మా గ్రామం అభివృద్ధి లి లేదు ఇది ఎంతవరకు సంజాసమియం అని రాయి పాడ్ గ్రామస్తులు అంటున్నారు మూడు గ్రామాలు అయినా పెద్దరెడ్డిపేట మంతూర్ రాయపాడు గ్రామాలకు ఒకే ఎంపీటీసీ స్థానం ఉన్నందున ఇప్పటివరకు మంతూర్ పెద్ద రెడ్డిపేట గ్రామస్తులే ఎంపీటీసీగా పదవులు చేపట్టారు అని గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా రజక వెంకటేశం మాట్లాడుతూ పుల్కల్ మండల పరిధిలోని పెద్ద రెడ్డి పేట ఎంపిటిసి అభ్యర్థి గా మూడు గ్రామాలకు ఒకే అభ్యర్థి కావడంతో ఇదివరకు మంతూర్ పెద్ద రెడ్డిపేట గ్రామస్తులే గత కొన్ని సంవత్సరాలు నుండి ఈ రెండు గ్రామాల ఎంపీటీసీ అభ్యర్థులే పదవులను అనుభవిస్తున్నారు. ఇది ఏంత వరకు సంజస్మీయమని ఆయన అన్నారు కావున ఇప్పటికైనా రాయపాడు గ్రామానికి తెలంగాణ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహా స్పందించి వెంకటేశం చేసిన సేవలను గుర్తించి ఒకసారి ఎంపిటిసి అభ్యర్థిగా బీఫామ్



ఇప్పిచ్చి మూడు గ్రామాల ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక ఓట్లతో గెలిపించాలని మంత్రి వర్యులను వెంకటేశం అన్నారు. కావున త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎంపీటీసీ అభ్యర్థిగా రజక వెంకటేశం మూడు గ్రామస్తుల ప్రజలు తమ అమూల్యమైన తమకు ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు.

## భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్న తెలంగాణ ఎమ్మార్పీఎస్ స్టేట్ సెక్రటరీ కొ లిక పోగు కాంతారావు మాదిగ

ప్రజలకి చేరువ ప్రతినిధి

రాజ్యాంగ విలువలతో న్యాయవాదిగా ఎదిగి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే అత్యున్నత న్యాయమూర్తిని అవమానించడం సిగ్గుచేటు ఎమ్మార్పీఎస్ స్టేట్ సెక్రటరీ కొలిక పోగు కాంతారావు మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పట్వారి గూడెం గ్రామం ఎమ్మార్పీఎస్ తెలంగాణ స్టేట్ సెక్రటరీ కోలిక పోగు కాంతారావు మాదిగ మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఈ సంఘటన పై సమగ్రమైన విచారణ జరిపించి దీని వెనక ఉన్న శక్తులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయిలో అక్టోబర్ 9 నుండి 19 వరకు పది రోజుల నిరసన ఉద్యమ కార్యాచరణ చెయ్యాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ పిలుపునిచ్చింది రాజ్యాంగ విలువలతో న్యాయవాదిగా ఎదిగి రాజ్యాంగ విలువలను కాపాడాలన్న నిబంధనలను విస్మరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గయాయ్ పై దాడి చేయడం సిగ్గుచేటని క్షమించరాని నేరమని అట్టి న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని, ఎమ్మార్పీఎస్ స్టేట్ సెక్రటరీ కోలిక పోగు కాంతారావు అన్నారు. మరియు సనాతన హిందూ ధర్మం పేరుతో ఒక మతోన్మాది అడ్వకేట్ సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సిజెఐ గవాయ్ పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని, ఇది వ్యక్తిగత దాడి కాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యాంగం పునాదులపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. గవాయిపై దాడి అంటే రాజ్యాంగం పైనే దాడి అని దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి భారత పౌరుడు దీనిపై స్పందించాలని పిలుపునిచ్చారు. ఇది దేశ న్యాయవ్యవస్థను అవమాన పరిచిన ఘోర ఘటనగా భావించి నిందితుడని ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లో విచారించి కఠిన





శిక్ష విధించాలని అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం భారత రాజ్యాంగాన్ని కాపాడడం, ప్రజల హక్కులను కాపాడడం పరిరక్షణ చర్యలు తీసుకునేది అత్యున్నత న్యాయస్థానం, సుప్రీంకోర్టుకు కలదని అలాంటి ధర్మసనంపై చెడు ప్రయోగాలు చేస్తే ప్రజాస్వామ్యానికి తీరని నష్టం వాటిల్లుతుందని ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ఇందుకు ప్రేరేపించిన మతశక్తులు ఏమైనా ఉంటే విచారణ చేపట్టి వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ స్టేట్ సెక్రెటరీ కొలిక పోగు కాంతారావు అన్నారు..

# బీసీలను మరోసారి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ.

- నామమాత్రపు చర్యలు చేసి జీవోల పేరుతో నానా యాగి చేసింది కాంగ్రెస్ పార్టీ.
- కోర్టులో స్టే విధింస్తే సంబరాలు చేసుకుంటుంది ముఖ్యమంత్రి వర్గం.
- కాంగ్రెస్ పార్టీకి 42 శాతం రిజర్వేషన్ మీద చిత్తశుద్ధి లేదు
- గుంజపడుగు హరిప్రసాద్ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ జాగృతి కరీంనగర్

ప్రజలకి చేరువ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ లోప భూయిష్టమైన విధానాలతో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి బీసీలకు చట్టబద్ధంగా రావలసిన 42 శాతం రిజర్వేషన్లు రాకుండా కుట్రలు చేస్తుంది. చిన్న పిల్లవాడికి కూడా తెలుసు ఇంద్ర సనాని కేసులో 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండకూడదు అని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉన్నప్పటికీ అసెంబ్లీలో తీర్మానం చేసిన గవర్నర్ అమోదం పొందితేనే అది చట్టంగా మారుతుంది. ఇవి అన్ని తెలిసి కూడ 42 శాతానికి జీవో ఇస్తున్నట్లుగా ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది ఈ రోజు న్యాయస్థానం ప్రభుత్వం ఇచ్చిన జీవో మీద స్టే ఇచ్చింది. ఈ ప్రభుత్వానికి మొదటి నుండి కూడ చిత్తశుద్ధి లేదు అనేది కోర్టు నిర్ణయంతో తరలిపోయింది. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతామని చెప్పినా కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా చర్యలు చేపట్టింది. దీనిపైన కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ అంశాన్ని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చిన తరువాత చర్యలు తీసుకుంటే బీసీలకు న్యాయంగా చట్టబద్ధంగా రావలసినటువంటి రిజర్వేషన్ వస్తుంది. కానీ ఇలా కాంగ్రెస్ పార్టీ బీసీ ప్రజలను మోసం చేస్తుంది ఎంతో మంది బిసి నాయకులు మొన్న వచ్చిన రిజర్వేషన్ ద్వారా తమకు పోటీ చేసే అవకాశం వచ్చింది అని ఇప్పటికే ఆర్థికంగా ఖర్చు పెట్టి నెత్తినోరు కొట్టుకుని పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ తెచ్చింది. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి కోర్టు స్టే రాగానే ముఖ్యమంత్రి వర్గం సంబరాలు చేసుకుంటున్నారు అంటేనే రేవంత్ రెడ్డి కుట్ర తెలిసిపోతుంది. ఇప్పటికైనా బిసి మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపిలు ఎమ్మెల్సీలు కుట్రలను పసిగట్టి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఈ బీసీ రిజర్వేషన్ అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి కేంద్ర ప్రభుత్వం ద్వారా రాజ్యాంగ సవరణ జరిగితేనే తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా కృషి చేయాలి. ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలను, ప్రతిపక్షాలను, ప్రజాసంఘాలను, బీసీ సంఘాలను ఢిల్లీకి తీసుకెల్లి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తేనే బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత వస్తాది తప్ప కాంగ్రెస్ పార్టీ ఎన్ని కపడ నాటకాలు ఆడిన ఇప్పటిలాగే కోర్టుల ముందు వీగిపోక తప్పదు. న్యాయ స్థానాలు కూడ మెజార్టీ ప్రజల వైపు ఆలోచన చేయాలి కానీ మొదటి నుండి బీసీల రిజర్వేషన్ అమలు కాకుండా న్యాయస్థానాలు బిసి వ్యతిరేకంగా తీర్పులు ఇస్తా ఉన్నాయి ఈ దేశంలో అత్యధిక జనాభా బీసీలు



ఉన్నారు. బీసీలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు కోర్టులు కూడా చర్యలు తీసుకోవాలని అప్పుడే రాజ్యాంగం మీద కోర్ట్ మీద ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## పాతకక్షలతో వ్యక్తి దారుణ హత్య

ప్రజలకి చేరువ ప్రతినిధి

సంగారెడ్డి: పుల్కాల్ మండలం బస్వాపూర్ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. అంగన్వాడీ టీచర్ జయమ్మ హత్య కేసులో నిందితుడు పుట్ట రాములు (55) ప్రతీకార దాడిలో మృతిచెందారు. నెలరోజుల క్రితం బెయిల్పై వచ్చిన రాములుపై మంగళవారం బస్వాపూర్లో బెగారి క్రాంతి తన స్నేహితులతో కలిసి దాడి చేశారు. తీవ్రగాయాలతో ఉన్న రాములును పోలీసులు ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయారు. గ్రామంలో శాంతిభద్రతల కోసం పికెటింగ్ ఏర్పాటు చేశారు.



## విద్యార్థులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- చెవిలో పూలతో ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన
- బొజ్జ హేమంత్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు



ప్రజలకి చేరువ ప్రతినిధి

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో విద్యార్థి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) నాయకులు వినూత్నంగా చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను అన్ని విధాలుగా మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ?8,000 కోట్లకు పైగా స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, శివ, జశ్వంత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## శారీరక ఆరోగ్యమే కాక మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి




ప్రజలకి చేరువ ప్రతినిధి

స్థానిక శిశు మందిర్ పాఠశాలలో మెంటల్ హెల్త్ వెల్ బీయింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాములు విద్యార్థులతో ప్రత్యేకంగా సంభాషిస్తూ, చిన్ననాటి నుండి మంచి ఆలోచనలతో, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి, సంక్షేమ సేవా వారోత్సవాల భాగంగా "మౌనం వీడి మద్దతును పెంచుదాం" అనే ప్రధాన లక్ష్యం ప్రతిపాదించబడింది. పాఠశాల ప్రధానచార్య సముద్రాల రాజమౌళి, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విశ్వహిందూ పరిషత్ బాధ్యులు కోమల్ల రాజేంద్ర రెడ్డి, గాలిపెల్లి వెంకట్, ఇనుగూరి రమేష్, ఇ. సింగమ రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ పేట మండల కన్వీనర్‌గా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



ప్రజలకి చేరువ ప్రతినిధి

తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ పెద్ద శంకరంపేట మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మరింత బలం చేకూరనుంది. మండల కన్వీనర్‌గా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. పార్టీ వ్యవస్థాపకులు, ప్రజా నాయకుడు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఆయన పార్టీ కండువా కప్పుకొని అధికారికంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పెద్ద శంకరంపేట మండలం నుంచి పార్టీకి బలమైన పునాది ఏర్పడుతుంది. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వరకు టీఆర్పీ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల కోసం కృషి చేయాలి. ప్రజలకు చేరువగా ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పార్టీ కార్యకలాపాలు కొనసాగించాలి అని సూచించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఆశీస్సులతో నాకు ఈ బాధ్యతలు రావడం గౌరవంగా భావిస్తున్నాను. పెద్ద శంకరంపేట మండలంలో ప్రతి గ్రామానికి టీఆర్పీ పార్టీని తీసుకెళ్తూ, ప్రజల సమస్యలకు పార్టీ ద్వారా బలమైన వేదికను కల్పిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నగేష్ ముదిరాజ్, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మాపురం యాదగిరి గౌడ్, రాములు ముదిరాజ్, నాగభూషణం, కుమార్, శ్రీనివాస్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.